Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, డిసెంబర్ 28, 2024 | సంపుటి - 20 | సంచిక 90 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ



హైదరాబాద్ : నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు.

2లో

## భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన మన్మోహన్ సింగ్

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ (ది క్రైం న్యూస్ ప్రతినిది) : ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దని రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆర్థికమంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని, ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు. ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనదని, ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను 2లో

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం

రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన

మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు

ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం

కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



హైదరాబాద్ : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. 2లో

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ



తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

2లో

## ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

సిఫార్స్ లేఖలు ఆమోదిస్తామన్న టీటీడీ

వారంలో రెండురోజులు మాత్రమేనంటూ మెలిక

తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. 2లో

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయాం



### మన్మోహన్‌కు సోనియా, రాహుల్, ఖర్గే నివాళి

### నేడు ఏఐసిసి కార్యాలయానికి పార్థివదేహం



న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2లో

- మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి
- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోదీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం





భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు.

2లో



### మన్మోహన్‌కు సిఎం రేవంత్ నివాళి

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు.

2లో

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

### 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

### హైకోర్టులో విచారణ..31కి వాయిదా






హైదరాబాద్ : ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్ మిగతా 2లో

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి

లాహోర్ : ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు.

2లో

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

### సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్ : కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్ట బోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎలాన్ వేశారని, అలర్టగా ఉండాలని తెలిపారు.

మిగతా 2లో

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

### ఆయన మరణం దేశానికి తీరని లోటు

### భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహించారని చెప్పారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.. కానీ, ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఢిల్లీలోని మన్మోహన్ సింగ్ నివాసానికి 2లో

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

తిరుమల : శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

## అటవీ రక్షణ పై అవగాహన కార్యక్రమం



అసిఫాబాద్ :క్రైమ్ న్యూస్ ప్రతినిధి.ఈ రోజు కొత్తపల్లి పిక్లతండా గ్రామపంచాయతీలలో అటవీ రక్షణ వన్య ప్రాణులను అక్రమంగా వేటడం అడవులను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అటవీ నరకడం వన్య ప్రాణులను వేటాడితే అక్రమ విద్యుత్ తీగలను అమరచితే కఠిన చర్యలు తీస్కుకుంటామని జోడేఘాట్ రెంజి అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి అనూష బీట్ అధికారి మహేష్ హైటిక్యాస్ సంస్థ సభ్యులు సాయి గ్రామస్తులు ఉదయ్ గారు గ్రామస్తులు పాల్గొన్నారు

# భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన మన్మోహన్ సింగ్

గణనీయంగా పెంచాయన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడని, డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోతారని, దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయింద వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు.

# గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయాం

రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

న్యూఢిల్లీ : శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్ : ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# మన్మోహన్‌కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.. మన్మోహన్ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్న ఆయన.. ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, యూజీసీ చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు.. దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారని గుర్తుచేశారు.. మన్మోహన్ సింగ్ పాలనలో 'బెస్ట్ మూమెంట్', 'అతిపెద్ద నిరాశ'..ఇక, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి దశ దిశను రూపొందించారు మన్మోహన్ అని కొనియాడారు చంద్రబాబు నాయుడు.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్టీఐ చట్టం, నరేగా, ఆధార్ లాంటి ఎన్నో పాలసీలు తీసుకొచ్చారు.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఉన్నతమైన పదవుల్లో పనిచేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్.. ఆయన మంచి రాజకీయ నాయకుడన్న చంద్రబాబు.. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు.. ఆయన లేకపోవడం దేశానికి తీరని లోటు.. బాధాకరం అంటూ చంద్రబాబు నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు.. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు

హైదరాబాద్ : మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్. త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటనతెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హెూంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.

# మన్మోహన్‌కు సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ : పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

# ముంబై ఉగ్రదాడి కుట్రదారు హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి

కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

## బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన శేరి సతీష్ రెడ్డి





**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. మన్మోహన్ సింగ్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని, భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి సంజీవరావు, లక్ష్మీనారాయణ, రేష్మ, రాజా ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, దుర్గా, పలువురు పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**వివేకానందనగర్ డివిజన్ లో..** మాజీ ప్రధానీ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట ఇందిరాగాంధీ విగ్రహం వద్ద డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొని సంతాపాన్ని తెలియజేసిన దొరపల్లి పరశురాములు, కచ్చిగల రమేష్, మేస్త్రి చంద్రయ్య, చిన్న హనుమంతు, నాగుల మల్లేష్, డీ.జే రాజు, డాన్ వెంకట్, భాషిపాక యాదగిరి, ఎం.డి యూసుప్ నర్సింగరావు, సిద్ది రాములు తదితరులు సంతాపాన్ని తెలిపారు.



# మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ నివాళులర్పించిన బండి రమేష్

**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశం నేడు ఆర్థికంగా ఇంత పటిష్టంగా ఉండటానికి కారణం నాడు ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా రిజర్వు బ్యాంకు గవర్నర్ గా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల బండి రమేష్ విచార%శీ% వ్యక్తం చేస్తూ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి బండి రమేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడుగంటిన పరిస్థితుల నుండి దేశం ఆర్థికంగా సగర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరడం వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు బండి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాళ్లు, మార్కెట్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి అశ్రునివాలి



**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి అయన ఆత్మకు శాంతి కలగాలని శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మన్మోహన్ సింగ్ సేవలను గుర్తు చేసుకుంటూ నాటి ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారన్నారు. దాదాపు దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి, ఆలోచనపరుడు, నిర్వాహకుడు, దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. నిజాయితీపరుడైన మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలనీ ప్రార్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. దిలీప్, వైస్ ప్రెసిడెంట్ సుకుమార్ రెడ్డి, సంజయ్, సెక్రటరీ శ్రవణ్, జాయింట్ సెక్రటరీ నయాన్, శ్రీకాంత్ యూనివర్సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అభిరామ్ జనరల్ సెక్రటరీ వేణు, సైదా, ప్రణయ్, వైస్ ప్రెసిడెంట్ హర్ష, సాయి తేజ, లోకేశ్వర్, జాయింట్ సెక్రటరీ నర్సింహ, విక్రాంత్, సాత్విక్, సిద్దార్థ్, కోఆర్డినేటర్ సుభాషిస్ జేఏసీ కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాఘవేంద్ర

**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూకట్ పల్లి విద్యార్థి అట్టొక్ రాఘవేంద్ర ఎన్నికయ్యారు. ఈ నెల 23 - 25 తేదీలలో సిద్దిపేటలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు డా. జానారెడ్డి నూతన కార్యవర్గం ను ప్రకటించగా, కూకట్ పల్లి నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాఘవేంద్ర, ఆయుష్ సింగ్, వైష్ణవికి చోటు దక్కింది. రాఘవేంద్ర గతంలో కూకట్ పల్లి నగర సంయుక్త కార్యదర్శిగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జిగా పనిచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులకు పలువురు అభినందనలు తెలిపారు.



# పార్టీ సేవకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది: బండి రమేష్



**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** ఫతేనగర్‌కు చెందిన కుక్కల రమేష్ బాబు గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడి గా పని చేసి ఇటీవల మరణించిన నేపథ్యంలో రమేష్ బాబు చేసిన సేవలను కొనియాడుతూ టీపీసీసీ. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ కి లెటర్ ను పంపించారు. ఆ లెటర్ ను శుక్రవారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో రమేష్ బాబు కుమారులకు బండి రమేష్ అందజేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా అంకితభావంతో పనిచేసిన రమేష్ బాబు సేవలు పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. కార్యక్రమంలో, కుక్కల రమేష్, క్రాంతి కుమార్, కుమారస్వామి, రాజు, కిరణ్, సురేష్ తివారి, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

**- సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని అందులో పెద్దపల్లి జిల్లా ఉందని దానిని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. పెద్దపల్లి జిల్లా రాఘవపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కొత్తపల్లి లో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం నిక్షయ్ శిబిర్100 రోజుల పథకంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీమతి అన్న ప్రసన్న కుమారిగారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె, వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ శిబిరాన్ని నిర్వహించారు.దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులలో స్క్రీనింగ్ పరీక్షలు, లక్షణాలున్నటువంటి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.పి.పి.ఎం కె.ప్రభాకర్, ఎం, ఎల్, హెచ్, పి, శ్రీ హర్ష ,హెచ్.ఈ.ఓ సాంబయ్య, తిరుపతమ్మ ఏ,ఎన్,ఎం. సరోజ, ఆశాలు సరోజ, స్వప్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న కమాన్ పూర్‌లో పౌర హక్కుల దినోత్సవం..!

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** కమాన్ పూర్ మండల కేంద్రంలో ఈనెల 30న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ వాసంతి ఒక ప్రకటన తెలియజేశారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయ ప్రవేశ లపై ఈ పోరా హక్కుల దినోత్సవ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. రెవెన్యూ శాఖ , పోలీసు శాఖ , పంచాయతీరాజ్, అంబేద్కర్ సంఘపు నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సంపాదకీయం

## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్!

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగంటింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జివిస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# మౌనమే మన్మోహన్ సమాధానం



### విమర్శలకు..పనితనంతో జవాబు
### చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి

న్యూఢిల్లీ : రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన ప్పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.

# మన్మోహన్‌తో విడదీయరాని బంధం



### ఇరుదేశాల బంధం బలోపేతం
### అగ్రరాజ్యం అమెరికా నివాళి

వాషింగ్టన్ : ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీరజీని ఞాతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.


## ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

### బలమైన దేశంగా నిలబడేలా చర్యలు

న్యూఢిల్లీ : భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు.

# నదీమతల్లికి వందనం

గోదావరి నదీ తీరంలో ఓ ఆధ్యాత్మిక గురువు ఆశ్రమాన్ని నిర్వహించేవాడు. అతడు తన శిష్యులతో గోదావరి జన్మస్థానమైన త్రయంబకం క్షేత్రానికి ఏటా వెళ్లేవాడు. అక్కడ బొట్టు బొట్టుగా మొదలై.. గంభీరమైన నదిగా అవతరించే గోదావరికి ప్రత్యేక పూజలు చేసేవాడు. ఓ ఏడాది ఆశ్రమ బృందం త్రయంబకేశ్వర్ బయల్దేరుతున్నది. ఇంతలో ఆశ్రమం పక్కనే ఉన్న గ్రామానికి చెందిన యువకులు కొందరు వచ్చారు. తాము కూడా యాత్రకు వస్తామని కోరారు. అందరినీ నదిలో స్నానం చేసి రమ్మన్నాడు గురువు. అందరూ సంతోషంగా నదిలో స్నానం చేసి ఒడ్డుకు చేరారు. గురువు మాత్రం వారిలో కొందరినే ఎంపిక చేసి తనతో యాత్రకు రమ్మని చెప్పాడు. ఎంపిక కానివారు.. 'మీతో రావడానికి మాకు ఎందుకు అర్హత లేదు' అని గురువును అడిగారు. అప్పుడు గురువు.. 'మన సంస్కృతిలో నదులను పవిత్రంగా భావిస్తాం. మన నాగరికత మొత్తం నదుల ఒడ్డునే అభివృద్ధి చెందింది. నీరు లేకపోతే జీవితమే లేదు. అలాంటి నదుల్ని మనం జాగ్రత్తగా కాపాడుకోకపోతే మానవ మనుగడే ఉండదు. ప్రాచీన కాలంలో నగరాలన్నీ నదీ తీరంలోనే నిర్మితమయ్యాయి. మన దేశంలో రుషులు, మునులు.. నదీ తీరంలోనే తపస్సు చేసుకునేవారు. అలాంటి నదులను మనం పవిత్ర భావనతో గౌరవించి అవి కలుషితం కాకుండా కాపాడుకోవాలి. ఇందాక స్నానం ఆచరించే సమయంలో నదులపై మీ వైఖరి ఏంటో స్పష్టమైంది' అన్నాడు గురువు. 'మేం చేసిన నేరం ఏమిటి?' అని మళ్లీ అడిగారు యువకులు. అప్పుడు గురువు 'నేను చెప్పిందే తడవుగా మీరంతా నేరుగా నదిలోకి దిగారు. యాత్రకు ఎంపికైన వారు నదిలో అడుగు పెట్టడానికి ముందు.. ఆ గోదావరి తల్లికి నమస్కరించారు. ఆ పవిత్ర జలాలను దోసిట తీసుకొని తలపై చల్లుకున్నారు. ఆ తర్వాతే నదిలో పాదం మోపారు. అంటే వాళ్లు నదిని పవిత్రంగా భావించారు. తల్లిగా గౌరవించారు. అందుకే వారిని యాత్రకు నాతోపాటు రావడానికి ఆమోదించాను. నదులను గౌరవించడం అలవర్చుకున్న తర్వాత మిమ్మల్నీ తీసుకెళ్తాను' అని వివరించాడు.



ఆధ్యాత్మికం

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో

# భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

### • టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ (92) మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శులు చరణ్ కౌశిక్ యాదవ్, జగదీష్ తదితరులు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా, ప్రధాని సలహాదారు గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించారని, దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో ఆయన ఒకరని అన్నారు. దేశ ఆర్థిక చరిత్రనే మలుపు తిప్పిన నాయకుడని, చారిత్రాత్మకమైన ఎన్నో




పథకాలు మన్మోహన్ సింగ్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని, జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుందని అన్నారు. విద్యాహక్కు చట్టం, సమాచారహక్కు చట్టం, జాతీయ ఆహార భద్రతా చట్టం, ఆధార్ కార్డు, వివిధ పథకాల్లో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి విధానాలను ఆయన సర్కారే అమలు చేసిందన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలకుగాను భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని




కోల్పోయిందని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

### • కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డా: వీరారెడ్డి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ : బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి,కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31.8.2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం,సీనియర్ పీఓ లట్టి రవిచంద్రలు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు. గనికి బంగారు భవిష్యత్ : వీరారెడ్డి దేశంలోనే




అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు. ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు,కాపర్తి వెంకటేష్, జ్యోతుల ప్రవీణ్, చిలుక సురేష్, సూత్రం శ్రీధర్ లు సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్‌లో ఘనంగా శాలువాతో సన్మానించారు.

# జర్నలిస్టుల ఐక్యతే సంఘం యొక్క లక్ష్యం

### - జిల్లా నాయకులు సమ్మయ్య, చంద్ర మోహన్

**ముత్తారం.డిసెంబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యుజే జిల్లా శాఖ అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ ఆదేశాలతో జిల్లా నాయకులు సమ్మయ్య,చంద్రమోహన్, మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, కోశాధికారి తగరం రాజు తో కలసి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులను ఐక్యం చేసి సమస్యలపై పోరాడటమే టీయూడబ్ల్యుజే (ఐజేయు) లక్ష్యం అని జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు సమ్మయ్య, చంద్రమోహన్ అన్నారు.సంఘం బలోపేతం కావాలంటే సభ్యుల సంఖ్య పెంచాలన్నారు.ప్రతి ఒక్కరు సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం చిత్త శుద్ధితో కృషి చేస్తుందన్నారు.పరిష్కారం కావాలంటే సంఘంలో ఉన్న నాయకులే కాకుండా ప్రతి జర్నలిస్టు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదు అనంతరం సభ్యులు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బగ్గని రవీందర్ (కిరణ్), దేవరనేని శ్రీధర్ రావు, గడ్డం శ్రీధర్, పొలం చిరంజీవి, రామంచ మహేందర్, బయ్య లక్ష్మణ్, ఐలి సంతోష్, శేరు కోటేష్, రొయ్యల రాజ్ కుమార్, కోటగిరి అంజి ప్రసాద్, బాలసాని రాజ్ కుమార్,గట్టు మహేష్, ఆనంతుల సంతోష్, ఏకు సతీష్ లు ఉన్నారు.





## రామగిరి పాత్రికేయుల సభ్యత్వ నమోదు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** ఐ.జే.యూ అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల (టియుడబ్ల్యూజె యు) సమావేశం సెంటినరీ కాలనీలో శుక్రవారం జరిగింది.రామగిరి మండలం పాత్రికేయుల సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఇకనుండి జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి గౌడ్, పీవీ రావు, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పెరవేన రవీందర్ యాదవ్, నల్లూరీ లింగయ్య, జ్యోతుల ప్రవీణ్, ఊట్ల తిరుపతి రెడ్డి, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, నంసాని సందీప్ యాదవ్, చింతం కిరణ్ కుమార్, సూత్రం శ్రీధర్, చిలుక సురేష్, పోలు మధుకర్, బర్ల వెంకటేష్, కాపార్తి అభిలాష్, ఏకు రవీంద్ర, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, మల్యాల రమేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కోలేటికి మాతృవియోగం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతికి మాతృవియోగం కలిగింది. మారుతి తల్లి సుశీలమ్మ ను అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కాగా ఆమె ఆరోగ్యం కుదుటపడక పోవడంతో కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇంటికి తీసుకువచ్చారు. గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శీను బాబు, సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.



## మాజీ ప్రధానికి నివాళులర్పించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం.డిసెంబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల వలనే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేలుకల జితేందర్, లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, మండల యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, యూత్ నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలం నూతన కమిటీ ఎన్నిక

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రామగిరి మండలం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలు గా బొల్లపల్లి రజిత, మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల వరలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షురాలు సిద్ధ శైలజ, సహాయ కార్యదర్శి ముత్తెర వేణి సంజన, అకౌంటెంట్ బెల్లంకొండ విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# మన్మోహన్ సింగ్‌కి నివాళులు

## అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, డిసెంబర్ 27( ది క్రైమ్ న్యూస్ ):** భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా,



అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారథ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని విజయరమణ రావు పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ , చిలుక సతీష్, నరసింహ రెడ్డి, సంతోష్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మధు, విష్ణు, షేక్ బాబర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాళులు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్27(ది క్రైమ్ న్యూస్):** స్థానిక రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వివిధ సంఘాల అధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుతాడి శివరాజ్ మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ దేశ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ ప్రతిష్టల కోసం పని చేశారని అన్నారు. దేశ ప్రజల కోసం రాజ్యాంగంలోని చట్టాలను అమలు చేశారని భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు ప్రతి మనిషికి హక్కు ఉంటుందని రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను అమలు చేశారని మన దేశ ప్రధానిగా విదేశాల నుండి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని, మాజీ ప్రధాని



మన్మోహన్ సింగ్ ఛిత్రపటంకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పెండ్యాల అంజయ్య, ఎరుకల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ దళిత నాయకుడు మాజీ ఎంపిటిసి దుబ్బల మధు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల ప్రశాంత్, నోటరీ వర్క్ కనకం రామకృష్ణ, అనసూరి వెంకన్న, తంగ్ర శ్రీనివాస్, గంగయ్య, మహేష్, రాహుల్త, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పేరుతో రూ.కోట్లు సంపాదించుకున్న చరిత్ర మీది

## - మీవల్ల బాగుపడ్డ ఒక్క దళితుడు నియోజకవర్గంలో లేడు
## - వర్గీకరణను అడ్డుకోవడం అయ్యే పనికాదు
## - పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీపై ఫైర్ ఆయిన దళితనేత పల్లె సదానందం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దళితుల పేరు చెప్పుకొని పార్టీలు మారుతూ రాజకీయ పబ్బం గడుపుకునే పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశికి భారత ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంశాఖా మంత్రి అమిత్ షా, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయిలేదని భారతీయ జనతా పార్టీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లె సదానందం మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్లను అడ్డుకుంటామని ఎంపి గడ్డం వంశీ ప్రకటించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తమ వైఖరిని తెలియపరచాలని డిమాండ్ చేశారు. వంశీ తండ్రి వివేక్, తాత వెంకటస్వామి, ఇతర కుటుంబ సభ్యులు 40యేళ్ళుగా దళితుల పేరుతో రూ.కోట్లు సంపాదించుకున్నారని, వారి కుటుంబం వల్ల బాగుపడ్డ ఒక్క దళితుడిని చూపించాలని సవాల్ విసిరారు. తాత, తండ్రి సంపాదించిన ఆస్థులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారని, అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఫలాలను వంశీలాంటి పెత్తందారి కుటుంబాలే అనుభవిస్తున్నయని విమర్శించారు. మందకృష్ణ కాలిగోటికి కూడా సరిపోని వంశీ, మందకృష్ణ ఆశయంపై విషంకక్కడం విడ్డూరంగా ఉందని సదానందం మండిపడ్డారు. మరోసారి బిజెపిపై విమర్శలు చేసినా, వర్గీకరణ గురించి తప్పుగా మాట్లాడిని ఊరుకోబోమని, నియోజకవర్గంలో తిరగకుండా చేసి మాదిగల సత్తా చూపిస్తామన్నారు. ప్రోటోకాల్ గురించి మాట్లాడుతున్న వంశీకి, స్వయాన తన సమావేశంలోనే దళిత మహిళ వ్యవసాయ మార్కెటి కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూపకు చేసిన అవమానంపై స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కుఠిల రాజకీయాల్లోకి జిల్లా కలెక్టరుని లాగడం సిగ్గుచేటని, కలెక్టర్ కోయ శ్రీహర్ష రాజకీయాలతో సంబందం లేకుండా తనపని తాను చేసుకుపోతున్నాడని స్పష్టం చేశారు. సొంతపార్టీ నాయకులనే మెప్పించలేని నీవు ప్రజలను ఎలా మెప్పిస్తావని పల్లె సద్దనందం ఎద్దేవా చేశారు.



# సమస్యల సాధనకు జీపీ కార్మికుల సమ్మె

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు ఆరు నెలల కాలం నుండి జీతాలు సరిగా అందక, ఇతర డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల టూ కెన్ సమ్మె అనగా తేదీ 27 28 తేదీలలో సమ్మె చేయుటకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కన్నూరి రామచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సమ్మె లో పాల్గొనడం జరిగింది. అలాగే మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించినందున వారికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ తరపున ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రామగిరి మండల శాఖ అధ్యక్షులు కర్నూల్ రామచందర్, దొడ్డిపాటి కనకయ్య చిందం శంకర్, డైరీ శంకర్ సమ్మయ్య, రామగిరి అశోక్, సాగర్, ముత్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

# మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# మా పొట్టలు కొట్టకండి....

## • మా కుటుంబాలను బజార్ల పడేయకండి.. • రాణపూర్ గీత కార్మికుల మొర..

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** మా పొట్టలు కొట్టి మా కుటుంబాలను బజార్ల పడేయకండి అని రానాపూర్ గీత కార్మికులు ప్రభుత్వాన్ని మరియు ఎన్టిపిసి యాజమాన్యాన్ని కోరుతున్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం రానాపూర్ ఈత వనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతారు. రానాపూర్ కన్నాల గ్రామ శివారులో రెండు గ్రామాల గీత కార్మికులు ఈత చెట్లను సుమారు 500 గీత కార్మికుల కుటుంబాలు గీసుకుంటూ కలు అమ్ముకుంటూ అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు. 1975- 80 సంవత్సరంలో మధ్యకాలంలో కన్నాల రాణాపూర్ శివారులోని వందలాది ఎకరాల వ్యవసాయ భూములు ఎన్టిపిసి పవర్ ప్రాజెక్టు కోసం రైతుల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు నీటి నిల్వ కోసం రైతుల నుంచి భూమి సేకరణ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్యామ్ లో ఉన్న ఈత చెట్లను స్ఫూర్తిగా తొలగిస్తూ బూడిద చెరువు నిర్మాణం చేయడం కోసం ఎన్టిపిసియమాన్యం చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతుంది. ఈత చెట్లను తీసివేయడం వెంటనే ఆపివేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి కన్నాల మరియు



రానాపూర్ గౌడ సంఘం కార్మికులు కోరుతున్నారు. వాల్టాకు వ్యతిరేకంగా ఈత చెట్లను నరకడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఏ గోలపు రాజయ్య గౌడ్, నాగుల నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్ గౌడ్, సర్వాయి పాపన్న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడాల రమేష్, మేడకోన రాజయ్య గౌడ్, ఎరుకల తిరుపతి గౌడ్, ఎరుకల రాముడు గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్ మునిగల రంగయ్య గౌడ్ ఏ గోలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సుల్తానాబాద్, డిసెంబర్ 27( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ కల్లెపల్లి జానీ, బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ మాదాసు వెంకన్న తదితరులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడాది క్రితం తొమ్మిది గ్రామపంచాయతీలకు కూడలిగా ఉన్న గర్రెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షను విజయ రమణారావు సందర్శించి సంఘీభావం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గర్రెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. తొమ్మిది



గ్రామపంచాయతీల ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# తెలంగాణ మంత్రి వర్గంలో ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మంత్రివర్గంలో ముస్లిమ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలి. అల్లూర్ లోని మసీదు ఈ ఖుబాలో జుమా ప్రసంగంలో ఖాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏడాది ముగిసినప్పటికీ మంత్రివర్గంలో ముస్లిములకు ప్రాతినిధ్యం లేకపోవడం పట్ల జమాఅతె ఇస్లామీహింద్ వైస్ ప్రెసిడెంట్, టెమ్రీస్ కౌన్సిలర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో ముస్లిమ్ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 2024-25 బడ్జెట్ లో ముస్లిములకు కేటాయించిన నిధుల్లో సగం నిధులనూ వెచ్చించలేదని ఆయన అన్నారు. గత పదేళ్లలో కేటాయించిన వక్ఫ్ భూములపై విచారణ జరిపి, వక్ఫ్ఆదాయాన్ని ముస్లిముల పురోభివృద్ధికోసం ఖర్చు చేయాలన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఓ తల్లి చనిపోవడం దురదృష్టకరమన్నారు. సినీ హీరోలను గుడ్డిగా అభిమానించడం మానుకోవాలన్నారు. న్యూయిర్ వేడుకల్లో మద్యం, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.



# మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు వాకర్స్ నివాళి



**సుల్తానాబాద్, డిసెంబర్ 27( ది క్రైమ్ న్యూస్):** దేశ మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అసోసియేషన్ సభ్యుడు ఐల రమేష్ మాట్లాడుతూ దేశం అదోపతి లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాతులుగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేదా సంపత్తితో దేశ ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో నిలిచారని కొని ఆడారు ఆయన మరణం దేశానికి తెలియని లోటని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరశురామ్, అమిరి శెట్టి రాజలింగం, కొమురవెల్లి భాస్కర్, కొమరవెల్లి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, వల్లాల రాజు, కొలిపాక రవీందర్, చొప్పరి సుమన్, కామని శ్రీకాంత్, ఉల్లెంగుల శ్రీనివాస్ ముస్తఫా, సిద్ధ తిరుపతి, కందునూరి కుమార్, మల్లేశం, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

# రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లో లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు తో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది ఇదేవిధంగా కార్మికులు కర్షకులు ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని మునుముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజాసామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో తోరూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి, వల్లపు సాయిలు, వెంకన్న, మల్లయ్య, శ్రీను, దసురు రాములు తదితరులు పాల్గొన్నారు.

# టోకెన్ సమ్మెతో ఉద్యమం తీవ్రతరం చేస్తాం



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెతో ఉద్యమం తీవ్ర తరం చేసాం అని లితెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అనుబంధం హెచ్-106)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవిలి అన్నారు. శుక్రవారం తొర్రూరులోని అమరవీరుల స్తూపం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల తో నిరసన తెలియజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ తమ జీవితాలను క్రొవ్వతి లా కరిగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల నిమ్మకు నీరెట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వతీరు ఉన్నదన్నారు.గత పది నెలలుగా వేతనాలు అందక అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగం వదిలి పట్టణాలకు వలస పోతున్నారని అన్నారు. జీతాలు అందక, జాబ్స్ పర్మినెంట్ కాక కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల దౌర్భాగ్యకరమైన పరిస్థితి తెలంగాణలో నెలకొందని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇస్తూ పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని లేదంటే నిరవధిక సమ్మె తప్పదన్నారు.ఈ కార్యక్రమానికి యూనియన్ లిజిల్లా అధ్యక్షుడు పాడియా బీకు మండల అధ్యక్షులు సోమనర్సయ్య మండల నాయకులు యాకయ్య,రాము వెంకట్, యాకయ్య, నరసయ్య మహేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సమావేశాలను జయప్రదం చేయండి

## - డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** మంథని పట్టణంలో డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ హాజరై మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా గోదావరి ఖని పట్టణ కేంద్రంలో జనవరి 3,4 వ తేదీలలో జరగబోయే భారత ప్రజాతంత్ర యువజన సమైక్య( డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులపాటు చర్చించుకోవడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా 150 మందితో ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశాల విజయవంతం కోసం మేధావులు, అభ్యుదయవాదులు, సామాజిక ఉద్యమకారులు ఆర్థికంగా మరియు హార్దికంగా తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ , అక్షయ్, రవి ,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్....

**హుజరాబాద్ డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** నెహ్రూ యువ కేంద్ర (ఎన్ వై కే ఎస్ ) కరీంనగర్ ఆధ్వర్యంలో యువ శక్తి యూత్ అసోసియేషన్ వారు హుజురాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 30, 31వ తేదీన వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షెటిల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. వాలీబాల్, కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా నాలుగు వేల రూపాయల విలువ గల క్రీడా సామాగ్రిని ఇవ్వబడును, అదేవిధంగా ద్వితయ స్థాయి వారికి ట్రోఫీలు ఇవ్వబడును., మరియు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించడం జరుగుతుంది అనియువ శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగాల అశోక్ తెలిపారు. ఆసక్తి గల యువజన సంఘాలవారు తమను సంప్రదించవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

## తెలంగాణ ఏర్పాటుకు ప్రధానిగా

# మన్మోహన్ సింగ్ కృషి ఎనలేనిది

### • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఢిల్లీలో మృతిచెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లడుతూ..... తెలంగాణ ఏర్పాటుకు ప్రధానిగా మన్మోహన్ సింగ్ చేసిన కృషి ఎనలేనిదని, గొప్ప ఆర్థిక మేధావిని దేశం కోల్పోయిందని, 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా దివాళా తీసిన ఆర్థికవ్యవస్థను శక్తివంతం చేసిన ఘనత మన్మోహన్ కే దక్కుతుందని కొనియాడారు. పీవి నరసింహ రావు విదానాల అమలులో కీలకపాత్ర పోషించి మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, పారిశ్రామిక క్రమబద్ధీకరణలతో సంపద సృష్టి జరిగి దేశ ఆర్థిక స్థితిగతులు మారడమే కాక ప్రధానిగా ఆధార్ కార్డ్, జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి అనేక పథకాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దన మన్మోహన్ సింగ్ ను పివి నరసింహ రావు ఒక శక్తిగా విశ్వసించారని గుర్తు చేశారు. వాణిజ్య మంత్రిత్వశాఖ ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్గా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా, ప్రధానమంత్రి సలహాదారుగా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ గా దేశానికి చేసిన సేవలకు మన్మోహన్ సింగ్ పేరు చరిత్రలో నిలుస్తుందని, మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే కవ్వంపల్లి మన్మోహన్ కు ఘన నివాళులర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు, మోరపల్లి రమణారెడ్డి, సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్,బి.రాఘవరెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పడాల శంకరయ్య, పోలు రాము, బండారి రమేశ్, మామిడి అనిల్ కుమార్,భాస్కర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, రెడ్డిగాని రాజు తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ కు చెందిన పొలవేణి గట్టుబాబు, మాడిషెట్టి అశోక్, అహల్య,మంగ అనే నలుగురు గురువారం వేములవాడలో శుభకార్యానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో మంగ మృతిచెందగా మిగిలిన ముగ్గురు తీవ్ర గాయాలపాలై కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులను శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి వైద్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరగడం దురదృష్టకరమని మృతురాలు మంగకు సంతాపం తెలిపి క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తిమ్మాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి నాయకులు గవ్వ రాజేందర్ రెడ్డి,అంతగిరి వినయ్ కుమార్ తదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు



# సమస్యల్లో 'మధ్యాహ్న భోజన' కార్మికులు

### • మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. అరకొర వసతులతో అష్టకష్టాలు పడుతూ విద్యార్థులకు వండి పెడుతున్నా తమకు కనీస వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతి కొద్ది వేతనంతో కుటుంబాలను పోషించలేక చాలా మంది మధ్యాహ్న భోజనం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల భోజన కార్మికుల మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ బొల్లపల్లి రజిత అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో నూతన మండల కమిటీ ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ నిర్వహించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇరువై మూడు సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అరకురా మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని మార్కెట్లో ఏడు, ఎనిమిది రూపాయలు కోడి గుడ్డు ధర ఉంటే ఐదు రూపాయలు చెల్లిస్తూ ఇస్తూ కోడి గుడ్డు పెట్టాలని అధికారులు కార్మికులను వేధిస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పద్దేనిమ్మిది వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో సరఫరా చేయని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షురాలు రజిత, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.



# అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్):** స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించటానికి, బోటని, జేఎల్ పోస్ట్ ల కోసం, ఎంఎస్సీ బోటని/జువాలజీ, బిఈడి అర్హత ఉన్నటువంటి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని ప్రిన్సిపాల్ రమణ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30వ తేది 2024 సోమవారం రోజున తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో మధ్యాహ్నం 10 గంటలకు కళాశాలలో డెమో కొరకు హాజరు కావాలన్నారు. ప్రతిభ కలిగిన వారు ఎంపిక చేయబడతారని ఎంపిక చేయబడిన వారు సొసైటీ నియమ నిబంధనల ప్రకారం పని చేయాల్సి ఉంటుందని ప్రిన్సిపల్ రమా కళ్యాణి తెలిపారు.

## కాటారంలో మరో దారుణ హత్య

### - భూ తగాదలే కారణం



**భూపాలపల్లి డిసెంబర్ -27 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంరెవెన్యూ సబ్ డివిజనల్ కేంద్రంలో శుక్రవారం దారుణ హత్య చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాటారంలో ఇప్పలగూడెం కు చెందిన దొంగిరి బుచ్చయ్య( 55 )అనే వ్యక్తి ని అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి సోదారి పవన్ దారుణంగా హత్య చేశాడు. పవన్ తండ్రి సోదారి లింగయ్య ( 20) వీరికి గ్రామంలో ఉన్న అట్టి చెరువు శిఖం పక్కన 30 గుంటల భూమి ఉన్నది అదే భూమి విషయమై పలుమార్లు గొడవలు పెట్టుకొని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా జరిగాయి. అంతేకాకుండా కోర్టులో కూడా కేసు నడుస్తుందని స్థానికులు తెలియజేశారు. శుక్రవారం ఉదయం పొలం వద్ద సోదారి పవన్ అలియాస్ రజనీకాంత్ తన తల్లిని మరియు తండ్రిని డోంగిరి బుచ్చయ్య పారతో నరికినట్లు సమాచారం. కానీ ఆ టైంలో పవన్ గొడవ వద్ద లేడట! పవన్ కు తన తండ్రి ఫోన్ చేసి అమ్మని డొంగిరి బుచ్చయ్య పారతో నరికినట్లు తెలియజేశాడు. గొడవ వద్ద నుండి డోంగిరి బుచ్చయ్య తన ఇంటికి పోతుండగా పవన్ మార్గ మధ్యలో కాపు కాచీ బుచ్చయ్య టీవీఎస్ బైక్ పై వస్తుండగా సుమారు సమయం ఉదయం 9:30 కర్రతో విచక్షణ రహితంగా బుచ్చయ్యను కొట్టి చంపేశాడు. గ్రామస్తులు ఇట్టి విషయాన్ని పోలీసు వారికి తెలియజేయగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బుచ్చయ్య శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. పూర్తి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్ డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధానమంత్రి దివంగత నేత మన్మోహన్ సింగ్ అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు ఈరోజు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సాయంత్రం సమయంలో మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరి స్వామి రెడ్డి వడ్లూరి విజయ్ కుమార్ హుజురాబాద్ హనుమాన్ టెంపుల్ ఛైర్మెన్ కొలిపాక శంకర్ లంకదాసరి లావణ్య హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, యేముల పుష్పలత ఆలేటి సుశీల యండి అఫ్సర్ ఎర్ర రవీందర్ ఎర్ర రమేష్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ యండి చాంద్ పాషా గంట కిరణ్ రెడ్డి కొడం రజిత యండి ఇమ్రాన్ పుల్ల రాధ ప్రవీణ్ కన్నబోయిన శ్రీనివాస్ తిరుపతి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజు కుమార్ జమదగ్ని మధుకర్ యండి సాదిక్ బుర్ర రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు..

### - మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ చనిపోవడందేశానికి తీరని లోటు అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం

# దేశానికి తీరని లోటు

**ధర్మపురి డిసెంబర్ 27, (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతికి సంతాపంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ గారని, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ



రహితుడగా పేరు పొందారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా శ్రీమతి సోనియా గాంధీ, మరియు అప్పటి పోరాడా దని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ లక్ష్మణ్ కుమార్ వివరించారు. కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని, సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌ద కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి

**- లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు 12000 ఇస్తామని ప్రకటించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుందని అన్నారు. ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీల మాత్రమే తీసుకుంటామని అనడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తామనడం నిరుపేదలను పథకానికి దూరం చేయడమేనని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఆధారంగా తీసుకుంటే మున్సిపాలిటీ పట్టణాల్లో ఉండే పేదలు ఈ పథకానికి దూరమైతారని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో భూమిలేని వారిని గుర్తించి వారికి భూమిలేని కార్డు ఇవ్వాలని సూచన చేశారు ప్రభుత్వ నిబంధనలను సవరించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఇట్టి విషయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని



అర్హులైన నిరుపేదలకు పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్,దళిత ఐక్యవేదిక నాయకులు బూడిద తిరుపతి,విద్యార్థి సంఘం జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొరింకుల సురేష్,సామాజిక ఉద్యమ నాయకులు ఇరువురాల ప్రసాద,అంబేద్కర్ సంఘం నాయకులు జంజర్ల శ్రీనివాస్, నందు తదితరులు పాల్గొన్నారు.



# నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ కవితకు వినతి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్27(ది క్రైమ్ న్యూస్):** నాయీబ్రాహ్మణులు ఈ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా ప్రయత్నం చెయ్యాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు హైదరాబాద్ నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో కలవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరాష్ట్రంలో దేవాలయాలోని కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, అదేవిధంగా మా నాయీబ్రాహ్మణ కులస్థులు రోజంతా నిలబడి కులవృత్తిని నిర్వహించడం వలన అనేక ఆరోగ్యపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. కాళ్ళ నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు వస్తున్నాయి.అలాగే యాబై సంవత్సరాలు దాటిన నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం నేత మరియు గీత కార్మికులకు ఇచ్చే వృద్ధాప్య పింఛను లాంటి పథకాన్ని నాయీబ్రాహ్మణులకు కూడా వర్తింప చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మా నాయీబ్రాహ్మణుల



సమస్యలు పరిష్కారం చేసే విధంగా తమరు శాసనమండలిలో ప్రస్తావన చెయ్యాలని కోరడం జరిగింది. నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు సహకరం అందిస్తానని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మానాల కిషన్, గొగ్గుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నడిగొట్టు సంతోష్, శ్రీరాముల రమేష్, గర్శకుర్తి విధ్యనగర్, వెముగడ్డ వరమేష్ సురంపల్లి పర్శారం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఎండపల్లి, డిసెంబర్ 27(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన గన్నేరువరం చంద్రయ్య (చందు )అనే వ్యక్తి మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ రమేష్ వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ నిరుపేద కుటుంబం కావడంతో చందు కుటుంబాన్ని పోషించలేని పరిస్థితిలో మరణించడం జరిగిందని గ్రహించి తక్షణ సాయంగా రూ.20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించి తన ఔదార్యాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లవేళలా వారి కుటుంబనికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబన్ని ఆదుకోవడం పట్ల సంఘ రమేష్ వ్యవహరించిన తిరుని చూసి గ్రామస్తులు పలువురు అభినందించారు.

# ఆర్యవైశ్య మహాసభ వైరా మండల, పట్టణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన వర్తక సంఘం నేత వనమా విశ్వేశ్వరరావు..**





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఆర్యవైశ్య మహాసభ వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన నూతన సంవత్సరం2025 క్యాలెండర్ ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు చేతుల మీదగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, నూకల ప్రసాద్ రావు, వైరా మండల మహాసభ అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్, కొల్లా రాంబాబు, సముద్రాల మురళీకృష్ణ, కటకం శివకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ వైరా పట్టణ అధ్యక్షులు, ధారా వెంకటకృష్ణ, జల్లా అవినాష్, కొణతాలపల్లి నగేష్ మెంబర్షిషిప్ చైర్మన్ మిట్టపల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ బి.వీరారెడ్డికి సన్మానం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి సింగరేణి అడ్ర్యాల ప్రాజెక్టు ఏరియా సందర్శించడానికి విచ్చేసిన రిటైర్డ్ కోల్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ సిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రస్తుత కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ బి.వీరారెడ్డి ని ఈ సందర్భంగా ఏపీఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, రీజియన్ సేఫ్టీజియం కె ఎచ్ గుప్తా, ఏ ఎల్ పి ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు ల సమక్షంలో ఏపీఎ విటిసి ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి సాంబయ్య ఎం.వీరన్న లు శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి



**జమ్మికుంట డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి డాక్టర్ మన్మోహన్ సింగ్ గకి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గొప్ప ఆర్థిక సంస్కర్తను జాతి కోల్పోయిందనీ, మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికి తీరని లోటని అన్నారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్. ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. దేశం ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితల్లో ఉన్నప్పుడు తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన మహనీయులు మన్మోహన్ సింగ్ గారని ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి జమ్మికుంట యూత్ కాంగ్రెస్ పక్షానా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పుదరి రేణుక శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, నాయకులు లింగరావు, ప్రశాంత్, సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెడ్తం...

- పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్న ఏసీపీలు - సోషల్‌మీడియాలో పనిచేస్తున్న వారిపై కేసులు పెడ్తుండ్రు
- మంథనిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నరు - అన్ని వేదికలను ఆశ్రయిస్తం ఎవరిని విడిచిపెట్టం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పని చేస్తున్న పోలీసులు తమ పద్దతి మార్చుకోకపోతే పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం, మంచిర్యాల ఏసీపీలు దేశంలో అత్యుత్తమైన పోలీస్‌శాఖకే మచ్చ తెచ్చారని, ఒక వార్డు మెంబర్ కాని ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు పోలీస్ అధికారులు వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పే వారని, కానీ ఈనాడు నాయకుడి ఇండ్లలోకి వెళ్లి పోలీసులే శాలువాలు కప్పించుకునే దౌర్భాగ్యంఎక్కడా చూడలేదన్నారు. రామగుండం, మంచిర్యాల ఏసీపీలు పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరిపేరు చెప్పితే వాళ్లపై కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియాలోయాక్టివ్‌గా పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రామగిరికి చెందిన పూదరి సత్యనారాయణగౌడ్‌పై గత ఆరు మాసాల్లో 9కేసులు నమోదు చేశారని, అందులో 4కేసులు ఒక్కరోజే పెట్టారన్నారు. ఒక్కటే అంశంపై ఒక్క వ్యక్తిపై నాలుగు కేసులు నమోదు చేశారని, అయితే ఒక్క అంశంపై కేసులు పెట్టవద్దనే నిబంధనలు ఉన్నా మంచిర్యాల, రామగుండం ఏసీపీలు బేఖాతరు చేశారన్నారు.దేశంలో గొప్ప రాజ్యాంగం ఉందని, ఆ రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని, అయితే మంథనిలో మాత్రం ప్రజాస్వామ్యం మాత్రం ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల జనగామలో ఓ వీఏఓను కలెక్టర్ తొలగిస్తే కోర్టు ఆశ్రయించాడని, ఈ క్రమంలో వీఏఓ ఎలాంటి అవినీతికి పాల్పడలేదని రుజువు కావడంతో కలెక్టర్‌పై కేసుకు కోర్టు సిఫారసు చేసిన విషయాన్నిపోలీసులు గమనించాలన్నారు. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయని, వాటిని మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. గతంలో 2010లో ఎలాగైతే పోలీసుకు కాంగ్రెస్ కండువా కప్పామో అదే రీతిలో పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డుల ఏర్పాటుకు సిద్దం అవుతున్నామన్నారు. చందుపట్ల రణధీర్ అనే వ్యక్తి పూదరి సత్యనారాయణగౌడ్, మల్క రామారావుపై ఫిర్యాదు చేస్తే 420 చీటింగ్ కేసు పెట్టారని, అందులో ఎవరికి సంబంధం లేదన్నారు. అలాగే మరో కేసులో పూదరి సత్యనారాయణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అసలు అక్కడ ఎస్సీలే లేరని ఆయన వివరించారు. ఇలా భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు తాము చెల్లించే పన్నులేనని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి వాళ్లు ఎవరి పేరు చెప్పితే వాళ్లపై కేసులు పెట్టడం మానుకోవాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులపై స్పందించలేదని, పోలీసులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అక్కడే తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రాజ్యంగంపై ప్రమాణం చేసి వచ్చింది కాంగ్రెస పార్టీకి పని చేయడానికా అని ఆయన ప్రశ్నించారు. దిగజారి కాంగ్రెస్ నాయకుడి ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంపై డీజీపీకి, సీఎంకు, గవర్నర్‌కు, చీఫ్ జస్టిస్‌కు దరఖాస్తు చేస్తామని, అలాగే అన్ని వేదికలను ఆశ్రయిస్తామని ఎవరిని విడిచిపెట్టమని ఆయన స్పష్టం చేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## - రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటఅని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక శ్రీపాద భవన్ ( ఐఎన్టియుసి ఆఫీస్)లో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యకులు రొడ్డ బాపన్న, సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడం లాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి మృతి చెందడం పట్ల ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా వాణిజ్య మంత్రిగా ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు మన్మోహన్ సింగ్ రెండుసార్లు మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

- గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వినియోగించిన సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవు
- నిషేధిత గుట్కాలు, అంబర్ విక్రయించరాదు.. - హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి..





**జమ్మికుంట డిసెంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి అన్నారు. వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పాన్ షాపులు, రోడ్ ల మీద పోలీస్ లు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి,డ్రగ్స్ ,ఎలాంటి మత్తు పదార్థాలు వినియోగించినా , సరఫర చేసిన, నిషేధిత గుట్కాలు అంబార్ లాంటివి విక్రయించిన, శాంతిభద్రతలకు విగాథం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని, ఎవరైనా అనుమనాస్పదంగా కనపడితే వెంటనే పోలీసుల దృష్టి కి తీసుకురావాలని ఏసీపి శ్రీనివాస్ జి సూచించారు. ఎలాంటి గొడవలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలను వేడుకలను తమ తమ ఇళ్లల్లో సంతోషంగా జరుపుకోవలని ప్రజలకు సూచించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ జి, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, వీణవంక ఎస్ ఐ తోట తిరుపతి, ఇల్లందకుంట ఎస్ఐ రాజ కుమార్, ప్రొబేషనరీ ఎస్ ఐ భార్గవ్ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మీ అమ్మాయిల బంగారు జీవితం కోసం..

# బెస్ట్ పెట్టుబడి ప్లాన్స్ ఇవే..



ఆడ బిడ్డలున్న పేరెంట్స్ వారి భవిష్యత్తు కోసం నిత్యం ఆలోచిస్తుంటారు. పెళ్లి కోసమో, ఉన్న విద్య కోసమో డబ్బులు సేవింగ్స్ చేస్తుంటారు. అయితే ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పలు రకాల ఇన్వెస్టమెంట్ ప్లాన్స్‌ను అందిస్తోంది. వీటివల్ల ప్రతీ నెల కొంత మొత్తం పెట్టుబడిగా పెంటుకుంటూ వెళితే.. మెచ్యూరిటీ సమయానికి భారీగా రిటర్న్ పొందే అవకాశం కల్పిస్తోంది. ఎలాంటి రిస్క్ లేకుండా మంచి రిటర్న్ పొందే అలాంటి కొన్ని బెస్ట్ ప్లాన్స్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఆడబిడ్డల కోసం అందుబాటులో ఉన్న బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌లో సుకన్య సమృద్ధి యోజనం ఒకటి. ఈ పథకం వివరాల విషయానికొస్తే ఇందులో 15 ఏళ్ల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఇలా చేస్తే చిన్నారికి 21 ఏళ్లు వచ్చిన తరువాతే మెచ్యూర్ అవుతుంది. 10 ఏళ్ల కంటే తక్కువ వయస్సున్న అమ్మాయిల పేరుతో ఈ ఎక్కౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఇందులో ఏడాదికి గరిష్టంగా 1.5 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకానికి ప్రస్తుతం 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. ఉదాహరణకు మీ చిన్నారి పేరుపై నెలకు రూ. 5 వేలు పెట్టుబడి పెడుతూ వెళ్తే అమ్మాయికి 21 ఏళ్లు నిండాక సుమారు రూ. 28 లక్షల రూపాయలు వస్తాయి. ఇక చిన్నారుల కోసం అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌లో జనరల్ ప్రోవిడెంట్ ఫండ్ ఒకటి. ఈ పథకంలో పెట్టుబడి పెడితే 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి 1.5 లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. 15 ఏళ్లు కాల వ్యవధి ఉండే ఈ పథకాన్ని ఇష్టం ఉంటే మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు. ఏడాదికి 1.5 లక్షలు పెట్టుబడి పెడితే 15 ఏళ్లకు మీ అమ్మాయికి 40 లక్షల 68 వేల 209 రూపాయలు చేతికి అందుతాయి. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే మొత్తం 20 ఏళ్లు దాటాక 66 లక్షల, 58 వేల 288 రూపాయలు చేతికి వస్తాయి. ఆడ బిడ్డలకు అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌లో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఒకటి. ఇందులో 7.85 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో ఏడాదికి గరిష్టంగా రూ. 2 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చు. ఇది కేవలం రెండేళ్ల కాల వ్యవధికి మెచ్యూర్ అవుతుంది. రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే రెండేళ్ల తరువాత 2 లక్షల 32 వేల 44 రూపాయలు చేతికి వస్తాయి.


# అతి తక్కువ ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్.. ఈ నెలాఖరులోపు కొనుగోలు చేస్తేనే..



దేశ మార్కెట్ లో ఎలక్ట్రిక్ వాహనాలు సందడి చేస్తున్నాయి. రోజూ ఒక కొత్త రకం మోడల్ స్కూటర్ దర్శనమిస్తోంది. అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటున్నాయి. ప్రజలకు అందుబాటు ధరలలో, స్టైలిష్ లుక్‌తో మతి పోగొడుతున్నాయి. ఈ స్కూటర్ల కొనుగోలుపై ఆయా కంపెనీలు ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నాయి. పికప్, వేగంగా, చార్జింగ్.. ఇలా అన్ని విధాలా మెరుగైన ఈ వాహనాలకు ఆదరణ ఎంతో బాగుంటోంది. అలాగే కంపెనీలు కూడా పలు ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఈ క్రమంలో క్వాంటమ్ ఎనర్జీ స్టార్టప్ ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తోంది. తన క్వాంటమ్ ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ స్కూటర్లపై 10శాతం డిస్కౌంట్‌ను ప్రకటించాయి. తగ్గింపు రేట్లు.. ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్ స్టార్టప్ అయిన క్వాంటమ్ ఎనర్జీ తన తాజా మోడళ్లు ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ ఎలక్ట్రిక్ వాహనాలను తగ్గింపు రేట్లతో మార్కెట్ లోకి విడుదల చేసింది. వీటిపై పదిశాతం తగ్గింపు ధరను ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ తక్కువ కాలం ఉండదని తెలిపింది. గతంలో ప్లాస్మా ఎక్స్ రూ.1.20 లక్షలు, ఎక్స్‌ఆర్ రూ. 1 లక్ష ధర ఉండేవి. ప్రస్తుతం తగ్గించిన ధరలలో ప్లాస్మా ఎక్స్ రూ. 1.09 లక్షలు, ఎక్స్‌ఆర్ రూ. 89 వేలకు లభిస్తున్నాయి. ఇవి ఎక్స్ షోరూమ్ ధరలు. అయితే ఈ ఆఫర్ మార్చి 31 వరకూ మాత్రమే ఉంటుంది. కాబట్టి ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి అవకాశం. మంచి పికప్.. ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ మోడళ్ల రెండు స్కూటర్లలో 1500 వాట్ల మోటార్, 60 లిథియం-అయాన్ బ్యాటరీ అమర్చారు. పికప్ విషయానికి వస్తే ప్లాస్మా ఎక్స్ కేవలం 7.5 సెకన్లలోనే సున్నా నుంచి 40 కేఎమ్ పీహెచ్ వేగం ఎత్తుకుంటుంది. గంటకు 65 కిలోమీటర్ల గరిష్ట వేగంతో వెళ్లవచ్చు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే సుమారు 110 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్లాస్మా ఎక్స్‌ఆర్ గరిష్ట వేగం గంటకు 60 కిలోమీటర్లు. ఈ బండిని ఒక్కసారి చార్జింగ్ చేస్తే సుమారు వంద కిలోమీటర్ల ప్రయాణం సాగించవచ్చు. వీటిలో ఎకో, స్పోర్ట్స్ అనే రెండు రకాలున్నాయి. రెండు మోడళ్లలో కీలెస్ స్టార్ట్, రివర్స్ గేర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రత్యేకతలు.. ఈ స్కూటర్లలో ఇంకా కొన్ని ప్రత్యేక ఆకర్షణలున్నాయి. ముందు, వెనుక ఎల్ఈడీ లైట్ సెటప్, బీఎమ్ఎస్, ఆన్ బోర్డ్ యూఎస్ బీ ఛార్జింగ్, టర్న్-బై-టర్న్ నావిగేషన్, బ్లూటూత్ కనెక్టివిటీ ఏర్పాటు చేశారు. వీటిపై కంపెనీ ఐదేళ్లు, లేదా 5 వేల కిలోమీటర్ల వరకూ వారంటీ ఇస్తుంది. ఈ రెండిటిలో ఏది ముందు వస్తే దానిని పరిగణనలోకి తీసుకుంటుంది. కొనుగోలుదారులు క్వాంటమ్ ఎనర్జీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టెస్ట్ రైడ్ కోసం షెడ్యూల్ చేసుకునే అవకాశం కూడా ఉంది. లేకపోతే దేశంలోని ఈ కంపెనీ షోరూమ్ లకు వెళ్లి స్కూటర్లను పరిశీలించవచ్చు.

# జీర్ణ ఆరోగ్యానికి పచ్చిమిర్చి..

## ప్రతి రోజూ తిన్నారంటే మీ ఒళ్లు ఉక్కుమాదిరి తయారవుద్దంతే!





పచ్చి మిర్చిలో విటమిన్ ఎ, సి, బి-1, బి-1, బి-3, బి-5, బి-6, బి-9, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఎన్నో ఉంటాయి. అలాగే, పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం నొప్పులను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. పచ్చి మిరపకాయలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు మన పూర్వీకులు. అవును.. నిజంగానే పచ్చి మిర్చి కడుపు సంబంధిత సమస్యలకు బలేగా పనిచేస్తుంది. చాలా మంది వర్షాకాలంలో ఎసిడిటీ, మలబద్ధకం వంటి అనేక సమస్యలతో బాధపడు తుంటారు. వారు పచ్చి మిరపకాయలను తీసుకోవచ్చు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పీచు జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. పచ్చిమిర్చిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. వేసవిలో చాలా మంది హీట్ స్ట్రోక్‌తో బాధపడుతుంటారు. కాబట్టి పచ్చిమిర్చి తీసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ సమస్య నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. రోజువారీ ఆహారంలో పచ్చిమిర్చి చేర్చుకోవాలనుకునే వారు రోజుకు 3 నుంచి 4 పచ్చిమిర్చి తీసుకుంటే సరిపోతుంది. అతిగా తింటే గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. పైల్స్‌తో బాధపడే వారు పచ్చి మిరపకాయలు వంటి మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

# ఈ సమస్యలున్న వారు పొరబాటున కూడా కాలీఫ్లవర్ ముట్టుకోకూడదు.. ఎందుకంటే?



కాలీఫ్లవర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ ప్రతిరోజూ కాలీఫ్లవర్ తినడం కొంతమందికి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఈ సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకుండా దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటే క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. క్యాలీఫ్లవర్‌లో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను పెంచుతాయి. అలాగే మీరు థైరాయిడ్ సమస్యలతో బాధపడుతుంటే కాలీఫ్లవర్ తినకండి. ఇది మీ సమస్యలను మరింత పెంచవచ్చు. కాలీఫ్లవర్ తినడం వల్ల థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాలీఫ్లవర్ ముఖ్యంగా 3, %4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు కాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. మీకు గాల్ బ్లాడర్, కిడ్నీలో రాళ్లు ఉన్నట్లయితే కాలీఫ్లవర్ తినకపోవడమే మంచిది. కాలీఫ్లవర్‌లో క్యాల్షియం ఉంటుంది. ఇది రాళ్ల సమస్యను పెంచుతుంది. అలాగే మీకు రక్తం గడ్డకట్టే సమస్యలు ఉంటే కాలీఫ్లవర్ తినవద్దు. కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలోని రక్తాన్ని చిక్కగా చేస్తుంది. కాబట్టి ఇలాంటి వారు కాలీఫ్లవర్ అస్సలు తినకూడదు. గర్భధారణ సమయంలో కాలీఫ్లవర్ తినకూడదు. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి క్యాలీఫ్లవర్‌ను నివారించడం చాలా ముఖ్యం.




## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు




మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి. బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.



# మహిళలెవరూ సీఎం సమావేశానికి హాజరుకానవసరం లేదు : పూనమ్‌కౌర్

ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పటికపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటిను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ కామెంట్స్‌పై ఎవరెలా స్పందిస్తారనేది చూడాలి.




# సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది. అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.





# మనం ఏదైనా చేయగలం : సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.




# అల్లుఅర్జున్ బెయిల్ పిటిషన్ వాయిదా

సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.




### రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.



# వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.




# మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్‌ఖేర్

మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్టను వదిలేద్దమనుకున్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి. ఆ చిత్రం వివాదాస్పదం అయ్యి ఉండవచ్చు.. కానీ ఆయన మాత్రం వివాదాలు లేనివాడు అంటూ అనుపమ్ చెప్పుకోచ్చాడు. అనుపమ్ ఖేర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'. ఈ సినిమాకు విజయ్ గుట్టే దర్శకత్వం వహించగా.. సంజయ్ బారు రచించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్: ది మేకింగ్ అండ్ అన్ మేకింగ్ ఆఫ్ మన్మోహన్ సింగ్' అనే నవళ ఆధారంగా ఈ సినిమా వచ్చింది. 2019లో విడుదలైన ఈ చిత్రం తీవ్ర విమర్శలను ఎదుర్కోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com